సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
గురువారం 06 మార్చి 2025 : పేజీలు 8

వివేక హత్య కేసు ప్రధాన సాక్షి

# వాచ్‌మెన్ రంగన్న మృతి

## అనారోగ్యంతో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి



కడప - మేజర్‌న్యూస్: మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి వాచ్మెన్ రంగన్న కడప రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఊపిరితిత్తుల జబ్బుతో తీవ్ర అనారోగ్యంగా ఉంటూ పులివెందుల హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉన్నారు. కాగా ఈయన పరిస్థితి విషమిం చడంతో పులివెందుల హాస్పిటల్ నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో కడప రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. వెంటిలేటర్‌పైన పోలీసులు

మిగతా 2పేజీలో

### రామాంజనేయ నగర్ పరిపాలన కార్యదర్శి గిరిని విధుల నుండి తొలగింపు..!

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ పురపాలక సంఘంలోని రామాంజనేయనగర్ సచివాలయం వార్డ్ పరిపాలన కార్యదర్శి కోన గిరిబాబు విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి విధుల నుంచి తొలగించిన్నట్లు, అదే విధంగా అనుమతి లేకుండా విధులకు రాకుండా అత్యవసర పరిస్థితుల్లో సమాచారం పరిపాలన కార్యదర్శి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకునేందుకు సంప్రదించిన స్పందించడం లేదని ఆయనకు ఉన్నతాధికారులు అంటే లెక్కచేయకుండా తన ఇష్టాను రీతిలో విధులకు హాజరవుతున్నాడని ఫిర్యాదులు రావడంతో రామాంజనేయ నగర్‌లో విచారణ చేపట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేలలో విధుల పట్ల అలసత్వం వహించేవాడని గతంలోకూడా విధులు పట్ల వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారని కమీషనర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాల పట్ల అధికారులు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకే రామాంజనేయ నగర్ పరిపాలన కార్యదర్శి విధుల నుంచి తొలగించినట్లు ఆయన చెప్పారు.

### రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు ..!

4లో

# మున్సిపాలిటీలపై... బకాయిల బండ..!




కడప, మేజర్‌న్యూస్

2లో

- ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించని ప్రభుత్వ శాఖలు
- జిల్లా వ్యాప్తంగా రూ.20 కోట్లకు పైగా బకాయిలు
- ఒక్క బద్వేల్ మున్సిపాలిటీ లోనే రూ.4.44 కోట్ల మొండి బకాయి
- ప్రభుత్వ శాఖల నుంచి రూ.1.70 కోట్ల ట్యాక్స్ పెండింగ్
- బకాయిలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మున్సిపాలిటీలు

మరో ఇరవై రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల అధికారులు ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లపై దృష్టి పెట్టారు. పన్నులు వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ లు చేపట్టారు. అయితే బకాయిదారులు ఎవరూ ట్యాక్స్ చెల్లించెందుకు ముందుకు రావడం లేదు. ప్రధానంగా ప్రభుత్వ శాఖల బకాయిలు మున్సిపాలిటీలకు గుదిబండగా మారాయి. కోట్ల రూపాయల ట్యాక్స్ బకాయిలు పేరుకుపోవడంతో మున్సిపల్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఒక్క బద్వేల్ పాలిటీలోనే అక్షరాల ఒక కోటి 70 లక్షలు ప్రభుత్వ శాఖల నుంచి బకాయిలు నిలిచిపోయాయి. మరో రూ. 4 కోట్ల వరకు ఇతరుల నుంచి ట్యాక్స్ రావలసి ఉంది. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిస్థితి ఇదేవిధంగా ఉంది. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు కలిపితే దాదాపు రూ.20 నుంచి 25 కోట్ల మొండి బకాయిలు పేరుకుపోయినట్లు తెలుస్తోంది.

## గువ్వల చెరువు ఘాట్‌లో.. లారీ బోల్తా..

# ముగ్గురు మృతి



కడప - మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని గువ్వల చెరువు ఘాట్ లో లారీ బోల్తా పడడం తో ముగ్గురు మృతి చెందారు. లారీ డ్రైవర్, క్లీనర్‌తో పాటు ప్రయాణీకుడు మృత్యువాత పడ్డారు. చింతకొమ్మదిన్నె పోలీసులు తెలిపిన మేరకు వివరాల మేరకు.. బెంగళూరు నుండి ఏలూరుకు ఏ.పి. 35 డబ్ల్యు 2989 నెంబరు గల లారీ చేపల మేతతో వెళ్తూ ప్రమాదానికి గురైంది. లారీ ఘాట్ రోడ్డు లోని 4వ మలుపు వద్దకు వచ్చే సరికి బ్రేక్ ఫైయిల్ అయినట్టు తెలుస్తోంది. దీంతో

మిగతా 2పేజీలో

# రేషన్ బియ్యం పట్టివేత..!

## 700 బస్తాలు స్వాధీనం

బద్వేల్ మేజర్‌న్యూస్: గోపవరం మండలం శ్రీనివాసపురం సమీపంలో నిరుపేదలకు అందించేరేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులుస్వాధీనం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే మైదుకూరు పట్టణానికి చెందిన వ్యక్తి బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని అనధికారిక గొడవలు ఏర్పాటు చేసుకొని రేషన్ షాపుల వద్ద పేదవాళ్లకి అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నెల్లూరు జిల్లా కృష్ణపట్నం ఎయిర్పోర్ట్ కు ఆనవాయితీగా తరలిస్తూ ఉండేవారు. మీది రేషన్ బియ్యం దందాకు అటు రెవెన్యూ అధికారులు అదేవిధంగా పోలీసు సిబ్బంది సహకారంతో విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమ దందా అక్రమ రేషన్‌బియ్యం దందాలు ఎవరు అడ్డుకున్న పాపన పోలేదు. నెల నెల భారీగా ముడుపులు అప్పచెప్పడంతో సివిల్ సప్లై అధికారులు

మిగతా 2పేజీలో



# ఇంగ్లీషుతోనే దళితుల అభివృద్ధి

**తెలుగుతో ఉన్నత ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించలేరు**
**రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు**



కడప ఎడ్యుకేషన్ : దళితులు,పేద బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధి భాష అకడమిక్ ఇంగ్లీషు భాషేనని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్, అడ్వకేట్ వై రమేష్ బాబు అన్నారు. బుధవారం కడప కాగితాలపెంటలో ఉన్న తన కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు నేడు మాతృ భాష తెలుగుపై ఉన్నత స్థాయి వర్గాలు తెలుగు భాష ను అన్ని విద్యా సంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలంటూ, పరభాష ఇంగ్లీషుపై మోజు తగ్గించుకోవాలని ఇటీవల కొన్ని సందర్భాల్లో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణలు తల్లి భాష తెలుగును అభివృద్ధి చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఉన్నత హోదాల్లో ఉన్న వారు ఇలా చెప్పడం దళితులను విద్యలో అణచివేసేందుకే నని ఆయన ఆరోపించారు.సినీ రచయితలు, సాహితీ వేత్తలకు తెలుగు భాష యాస ప్రాసలకు, డైలాగులకు పనికి వస్తుందేమో కానీ దళితుల ఉద్యోగాలు, ఉపాధి రంగాలకు ఏమాత్రం పనికి రాదన్నారు.తల్లి భాషను ఇంట్లో తల్లి దగ్గర కుటుం బంలో మాట్లాడి గౌరవిద్దామన్నారు. కేవలం ఒక తెలుగు తోనే ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించ లేరని చెప్పారు.ఎన్ వి రమణ, వెంకయ్యనాయుడులు కేవలం తెలుగు చదువుకొని ఉన్నత పదవులు అలంకరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేవలం తెలుగు భాషతోనే వారు ఉన్నత పదవులు పొందారా అని ఆయన ప్రశ్నించారు.ముందు ఎన్.వి.రమణ, వెంకయ్యనాయుడులు తెలుగు నెలలు (ప్రభవ, విభవ) నేర్చుకోవాలని హితవు పలికారు. ఎన్.వి. రమణ జ్యుడీషియల్ సర్వీస్ టెస్ట్ రాసి క్రింది స్థాయి మెజిస్ట్రేట్లో హైకోర్టు, సుప్రీంకోర్టు పెదవులను అలంకరించలేదని గుర్తు చేశారు.కొలీజియం పేరుతో వివిధ పద్ధతుల్లో నామినేట్ అవుతున్నారనే విషయాన్ని గమనించాలన్నారు. వెంకయ్యనాయుడు బిజెపిలో అత్యున్నత పదవి అలంకరించడం సంతోషమన్నారు. అయితే తన యాస ప్రాసలతో ఉపరాష్ట్రపతి పదవి రాలేదని, రాజకీయ కారణాలతో నామినేట్ చేయబడ్డారని చెప్పారు.ఎన్ వి రమణ, వెంకయ్య నాయుడు పిల్లలు మాత్రం ఆక్స్ఫర్డ్ స్కూల్లో చదవాలి,పేద పిల్లలు మాత్రం వీధిబడి తెలుగులో చదవాలా అని ప్రశ్నించారు.ఉన్నత స్థాయి చదువులు, పదవులు, ఉద్యోగాలు ఆంగ్ల భాష లో ఉన్నాయి కాబట్టి ఇంగ్లీషును గౌరవిద్దాం, ఇంగ్లీష్ నేర్చుకుందా మని హితవు పలికారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

# రేషన్ బియ్యం పట్టివేత..!

(మొదటి పేజీ తరువాయి)

రేషన్ షాపు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి తనిఖీలు చేసిన సందర్భాలే లేవు. నాయకుల అండదండలతో రేషన్ షాపులు దక్కించుకున్న వారు పేదలకు అందించాల్సిన బియ్యాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. కోటను ప్రభావం వచ్చిన తర్వాత రేషన్ షాపుల అక్రమ దందాకు గ్రూపులుగా ఏర్పడి నువ్వు ఒకరిపై ఒకరు గోప్యంగా అధికారులకుఫిర్యాదు చేయడంతో సివిల్ సప్లై డిప్యూటీ శివకుమార్ రెవెన్యూసిబ్బంది శ్రీనివాసపురం వద్ద లారీ తనిఖీ చేయడంతో అందులో రవాణా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న 700 బస్తాలు బియ్యాన్ని అదేవిధంగా వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకుమైదుకూరుకు చెందిన సూరిశెట్టి ప్రసాద్కు చెందిన రేషన్ బియ్యం అధికారులకు తెలిపినట్టు సమాచారం. సదరు వ్యాపారి లేవి కాంట్రాక్టర్ ముసుగు లొ అక్రమంగా రేషన్ బియ్యం తరలించడంలో సిద్ధ హస్తుడని విశ్వనీయ సమాచారం. స్వాధీనం చేసుకున్న బియ్యంను శాంపిల్స్ తీసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ల్యాబ్ పంపించామని సివిల్ సప్లై డిటి తెలిపారు.

# వాచ్‌మెన్ రంగన్న మృతి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొని రావడం జరిగింది. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ రంగన్న మృతి చెందారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో రంగన్న కీలక సాక్షి కావడంతో సమాచారాన్ని సిబిఐ అధికారులకు, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ అందించినట్లు తెలుస్తోంది.

# లారీ బోల్తా - ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

కారును డీ కొని ఘాట్ లో పడిపోయింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ సాంబయ్య (35)తో పాటు క్లీనర్ మృతి చెందాడు. చక్రాయపేట మండలం కుప్పకుంట పల్లికి చెందిన కొవ్వూరు వివేకానంద రెడ్డి (40) రామాపురంలో లారీలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈయన తీవ్రంగా గాయపడం తో చికిత్స కొరకు 108 లో రిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సి. ఐ శంకర్ నాయక్, ఎస్. ఐ శ్రీనివాసులు రెడ్డి తన సిబ్బంది కానిస్టేబుల్స్ శ్రీను, సుబ్బరాయుడు, అహమద్ తో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. లారీ లో చిక్కుకున్న వారిని అతికష్టం గా బయటకు తీశారు. ఈ ప్రమాదంపై చింతకొమ్మదిన్నె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపాలిటీలపై.. బకాయిల బండ!

ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లకు ఇంకా 20 రోజులే మిగిలి ఉంది. దీంతో అధికారులు పూర్తిగా వసూళ్లపైనే దృష్టి సారించారు. అయితే మొండి బకాయి దారులు ట్యాక్స్ చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మున్సిపాలిటీ అధికారులకు బకాయిలు వసూలు చేయడం తలకు మించిన భారంగా మారుతుంది. జిల్లాలోని కడప కార్పొరేషన్ తో పాటు బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల మున్సిపాలిటీలలో గత పదేళ్లుగా ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు పెరుగుతూనే ఉన్నాయి. వీటి వసూళ్లకు అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నా బకాయి దారులు మాత్రం ముందుకు రావడం లేదు. కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తంలో ట్యాక్స్ చెల్లించాల్సిన వారిపై రెవెన్యూ రికవరీ యాక్టును అమలు చేయడానికి నిర్ణయించి నోటీసులు జారీ చేస్తున్నారు. అయినా కూడా ఫలితం కనిపించడం లేదు. ప్రధానంగా ప్రభుత్వ శాఖలకు చెందిన ట్యాక్స్ బకాయిలు పేరుకు పోతున్నాయి. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు కలిపితే ప్రభుత్వ కార్యాలయాల బకాయిలే రూ.10 కోట్లకు పైగా ఉంటుందని తెలుస్తోంది. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో పరిస్థితిని ఒకసారి పరిశీలిస్తే.. రూ.4.44 కోట్ల ట్యాక్స్ బకాయిలు వసూలు కావలసి ఉండగా అందులో ప్రభుత్వ శాఖలకు చెందిన బకాయిలే రూ.1.70 కోట్ల మేర పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఇందులో 64 ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ట్యాక్స్ చెల్లించాల్సి ఉంది. పోలీస్ శాఖ నుంచి రూ.39.42 లక్షలు, పోలీస్ వారి నివాసం పేరుతో రూ. 21.90 లక్షలు, ఏపీ గురుకుల పాఠశాల నుంచి రూ.12.44 లక్షలు, పోస్ట్ ఆఫీస్ నుంచి రూ.7.06 లక్షలు, ఇరిగేషన్ గోడౌన్‌కు సంబంధించి రూ.5.28 లక్షలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి సంబంధించి రూ.4.68 లక్షలు, ఆర్టీవో కార్యాలయం, ఆర్ అండ్ బి అతిథి గృహం, ఎన్జీవో హోం, ప్రభుత్వ హాస్టల్స్, తహసిల్దార్ ఆఫీస్, అటవీ శాఖ కార్యాలయం, సబ్ ట్రెజరీ, సివిల్ సప్లై గోడౌన్, ఎంపీడీవో కార్యాలయం, టిటిడి కళ్యాణ మండపం ఇలా.. ఒకటేమిటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ప్రాపర్టీ ట్యాక్స్ పెండింగ్ లో ఉంది. అక్షరాల. రూ.1.70 కోట్ల మేర వసూలు కావలసి ఉందని బద్వేల్ మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వీటి వసూళ్ల కోసం ఎంత ప్రయత్నించినా ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందించడం లేదు. చాలా ప్రభుత్వ శాఖలు ప్రధానంగా పోలీస్ శాఖ నుంచి 2001-02 నుంచి కూడా ట్యాక్స్ చెల్లింపులు జరగడం లేదు. దీంతో ఈ ప్రభుత్వ శాఖలన్నింటినీ మున్సిపల్ అధికారులు మొండి బకాయిల కింద చేర్చారు. ఈ పరిస్థితి ఒక బద్వేల్ మున్సిపాలిటీ సంబంధించినది కాదు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలతోపాటు కడప కార్పొరేషన్ లో కూడా కోట్ల రూపాయల మొండి బకాయిల పేరుకు పోయాయి. ఇలా, రూ.20 -25 కోట్ల మధ్య మొండి బకాయిలు వసూలు కావలసి ఉంది. ఏటా ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని సందర్భాల్లో పెనాల్టీలు సైతం మాఫీ చేస్తున్నా బకాయిదారుల నుంచి ఆశించిన స్పందన కనిపించడం లేదు. ఇలా కోట్ల రూపాయల ట్యాక్స్ లు పేరుకుపోవడంతో మున్సిపాలిటీలలో అభివృద్ధి కుంటుపడుతోంది. పారిశుద్ధ్యం నిర్వహణ కూడా కష్టంగా మారింది. సిబ్బందికి వేతనాలు వంటివాటికోసం ప్రభుత్వ నిధులపై ఆధార పడవలసి వస్తోంది. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆయా ప్రభుత్వ శాఖలతో చర్చించి మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించేలా ఆదేశించాల్సి ఉంది. అయితే కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తంలో ట్యాక్స్ చెల్లించాల్సిన వారిపై రెవెన్యూ రికవరీ యాక్టును మునిసిపాలిటీ అధికారులు అమలు చేయవచ్చు. మొదట నోటీసులు జారీ చేసి ఆస్తులను స్వాధీనం చేసుకునే డ్రెస్సులు బాటు ఉంది. అయితే ప్రైవేటు వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తున్నారు. అయినా కూడా ఫలితం కనిపించడం లేదు. ఇక ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎటువంటి నోటీసులు జారీ కావడం లేదు. మున్సిపాలిటీ అధికారులు ఆ దిశగా అడుగులు వేయటం లేదు. దీంతో ప్రభుత్వ శాఖల నుంచి రూ. కోట్ల మేర మొండిబకాయిలు పేరుకుపోతున్నాయి. దీనిపై జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నాణ్యమైన విద్యను అందడమే లక్ష్యం : కలెక్టర్



కడప, మేజర్‌న్యూస్: జీవో 117 ఉపసంహరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థు లకు నాణ్యమైన గుణాత్మక విద్య అందడమే కాకుండా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజి ఆర్ఎస్ హాలులో జీవో 117 ఉపసంహరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సన్నాహక మార్గదర్శకాలపై.. క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ, నివేధికల సమర్పణ తదితర అంశాలపై... సంబంధిత విద్యా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. 2 నెలల పాటు క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత శాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులల్లి, పలువురు మేధావులతో అధ్యయనం చేలాట్టడం జరిగిందన్నారు. సంబందిత అధ్యయనానికి సంబంధించిన నివేదిక రిపోర్టును పరిగణలోకి తీసుకుని.. ప్రభుత్వం సూచించిన ప్రమాణికాల ఆధారంగా జిల్లాలోని పాఠశాలలలో కొంత మార్పును చేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కొత్తగా జారీచేసే జీవో ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాగా జీవో 117తో ప్రాథమిక విద్యావ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని పలువురు ఉపాధ్యాయులు, మేధావులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదించారు. శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2 తరగతులు ఉంటాయి. వీటిని మహిళా, శిశు సంక్షేమ శాఖ నడుపుతుంది. ఫౌండేషనల్ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1-2 తరగతులుంటాయి. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో ప్రీప్రైమరీ 1, 2, 1- 5 తరగతులు ఉంటాయి. మోడల్ ప్రైమరీ స్కూల్‌లోనూ ప్రీప్రైమరీ 1, 2, 1-5 తరగతులుంటాయి. వీటిలో ప్రతి తరగతికి ఒక్కో టీచర్ చొప్పున ఉంటారు. ఉన్నత పాఠశాల్లో 6-10 తరగతులుంటాయి. ఇక ప్రాథమిక పాఠశాలల్లో వేటిని మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మార్చాలో గుర్తించేందుకు మండల స్థాయి, క్లస్టర్ స్థాయిలో కమిటీలను నియమించడం జరిగిందిన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీ వార్డుల్లో ఈ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకురవడం జరుగుతోందన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6-8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే అక్కడి తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మారుస్తారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 60, అంతకంటే ఎక్కువ ఉంటే ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30 నుంచి 60 మధ్యలో ఉంటే బడిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటారన్నారు. అంతేకాకుండా కొత్త పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపులోనూ మార్పులు చేయనున్నారున్నారు. జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల స్థానంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు నిర్వహణలోకి వస్తాయి తప్ప.. ప్రాథమిక పాఠశాలల తరగతులు మారుతాయే తప్ప ఆ పాఠశాలలను మూసివేసి ప్రసక్తి వుండదన్నారు. ఈ అంశాన్ని గుర్తుంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తిస్థాయి వివరణలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తీసుకోనున్న జీవో 117 ఉప సంహరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడమే కాకుండా.. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంచి వాతావరణం, ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం, అనుకూలమైన మౌలిక సదుపాయాలు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా గుర్తించాలన్నారు. జిల్లాలో బేసిక్ ప్రైమరీ పాఠశాలలను ప్రమోట్ చేస్తున్నారంటే... అందుకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. మనం తీసుకునే నిర్ణయాలు పిల్లలను నాణ్యమైన విద్యకు దగ్గర చేసే విధంగా ఉండాలన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీలు, మండల సమాఖ్య సభ్యులతో కులంకుశంగా మాట్లాడితేనే... సరైన నిర్ణయాలు బయటకు వస్తాయన్నారు. ప్రతి మహిళా సమాఖ్య సభ్యురాళ్లు కూడా దాదాపు తల్లుల బాధ్యతను పోషిస్తుంటారు కవట్టి.. పిల్లల ఆలనా పాలనా.. చదువు సంధ్య అనేవి ఆయా గ్రామాల్లోని కంటే తల్లులకే బాగా తెలుసునని గుర్తు చేశారు. విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందేంచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను ఉపసంహరించే యోచనలో ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే.. అందరి అభిప్రాయాలను పరిగాణలోకి తీసుకుని విలువైన, న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శంషీరుద్దున్, మండల విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

### మండల ఏవో శివరామ కృష్ణారెడ్డి


**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద50శాతం సబ్సిడీతో రైతులకు ఉపయోగపడేపనిముట్ల అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్ శివరామ కృష్ణారెడ్డి తెలిపారు అందులో పవర్ స్ప్రేయర్లు మ్యానువల్ ఆపరేటేడ్ స్ప్రేయర్లు ట్రా క్టర్ ఆపరేటడ్ స్ప్రేయర్లు ట్రాక్టర్ వ్యవసాయ పనిముట్లు రోటవేటర్లు అందజేస్తున్నట్లు తెలిపారు ఈ వ్యవసాయ పనిముట్లకు సంబంధించి రాజుపాళెంమండలానికి సబ్సిడీ రూ. 7.56 లక్షలు మంజూరైనట్టు తెలిపారు.

# ఎద్దుల బండిని ఢీకొన్న లారీ మహిళ మృతి



**కొండాపురం, మేజర్‌న్యూస్:** కొండాపురం మండలం ఏటూరు గ్రామం వద్ద నేడు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ, ఎద్దు చనిపోగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తాళ్ల ప్రొద్దుటూరు పోలీసుల కథనం మేరకు ఏటూరు గ్రామానికి చెందిన రాఘవరెడ్డి,నారాయణమ్మ దంపతులు ఎద్దుల బండిలో పశువులకు మేత కొరకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో నారాయనమ్మ, ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన రాఘవరెడ్డిని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్ల ప్రొద్దుటూరు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మడక శివకుమార్



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎర్రగుంట్ల మండల అధ్యక్షుడిగా స్థానిక పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీరామ లాడ్జి యజమాని కీ.శే. మడక మునయ్య మనవడు మడక శివకుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి నియామక ఉత్తర్వులు జారీ చేశారని మడక శివకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి కి జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు సింగం శివ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండల నాయకులతో కలిసి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

# ఇళ్లు ఇంకెన్నాళ్లు..! పేదలకు సోంత ఇంటి కల నెరవేరేనా?

### పక్కా గృహాల నిర్మాణంలో తీవ్ర జాప్యం - టిట్కో ఇళ్లపై జాప్యమేలా? అసెంబ్లీ సమావేశాలలో ప్రజా ప్రతినిధులు గళం వినిపిస్తారా.





**కడప సిటీ, మేజర్ న్యూస్:** కడప జిల్లాలో పక్కా గృహాల నిర్మాణం కొనసాగుతూనే ఉంది ఎన్ని గొడవలు లక్ష్యాలు నిర్దేశించుకున్న ఆశించిన ఫలితం కనిపించడం లేదు ఇల్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందు రావడం లేదు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం రూ ఒకటే 80 లక్షలు సరిపోకపోవడం నిర్మాణ ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేకపోవడమే ప్రధాన కారణం గా చెప్పవచ్చు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 1,05,867 గృహాలు మంజూరు అయితే నేటికీ15,127 ఇల్లు నిర్మాణమే ప్రారంభం కాలేదని నిర్మాణాలపై తెలుస్తుంది రెండేళ్లు గడుస్తున్నా కేవలం 39 468 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు అధికారిక నివేదిక ప్రకారం తెలుస్తుంది. అయితే ప్రభుత్వం 2026 మార్చి వరకు గడువు విధించడంతో అసంపూర్తి నిర్మాణాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మాణ లేఔట్ లో ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. జిల్లాల పీఎంఏవై కింద అర్బన్ రూరల్ ప్రాంతాలు కలిపి 1,05, 867 ఇల్లు మంజూరు అయ్యాయి ఇందులో అర్బన్ ప్రాంతాలకు 1,02,770 రూరల్ ప్రాంతాలకు 3,097 ఇల్లు కేటాయించారు వీటిని నిర్మాణ మొదట్లో వేగంగా ప్రారంభమైన తర్వాత పూర్తిగా మందగించింది అప్పట్లో ఇసుక అందుబాటులో లేకపోవడం సిమెంటు ఐరన్ ధరలు విపరీతంగా ఉండడం ఇల్లు నిర్మాణం ప్రాంతంలో రోడ్లు నీరు విద్యుత్ వంటి మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు వెనుకడుగు వేశారు ఫలితంగా నేటికీ 15, 127 గృహాల నిర్మాణమే ప్రారంభం కాలేదని స్పష్టంగా తెలుస్తుంది. కడప నియోజకవర్గానికి 23,868 గృహాలు మంజూరు చేయగా అందులో 6610 పూర్తయినట్టు సమాచారం కమలాపురం నియోజకవర్గంలో 5015లు మంజూరు చేయగా 3016 గృహాలు పూర్తయ్యాయి పులివెందుల నియోజవర్గానికి 19872 గృహాలు మంజూరు కాగా అందులో 7080 పూర్తి అయ్యాయి జమ్మలమడుగు వర్గానికి 10125 గృహాలు మంజూరు కాగా అందులో 5117 పూర్తయినట్లు సమాచారం బద్వేలు నియోజకవర్గానికి 11593 గృహాలు మంజూరు కాగా 5348 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది ప్రొద్దుటూరు నియోజకవర్గానికి 21 569 లో కేటాయించగా కేవలం 3231 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు సమాచారం . లిమరోసారి గడువు పొడిగింపులి పీఎం ఏవై కింద మంజూరైన ఇళ్లను ఈ ఏడాది మార్చి నెల కొరకు పూర్తి చేయాల్సి ఉంది వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇల్లు పూర్తి చేయించేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే వందరోజుల గృహ నిర్మాణాల ప్రణాళికను ప్రకటించింది జిల్లాలో కూడా 10 వేల గృహాల నిర్మాణం పూర్తి చేయించాలని నిర్ణయించారు కానీ ఆశించిన ఫలితం కనిపించలేదు ఈ ప్రణాళికలో భాగంగా జిల్లాలో 44280లో పూర్తి చేసినట్లు తెలుస్తుంది అనేక కారణాల తో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు పెద్దగా సుముఖంగా లేరు దీంతో అధికారులకు లక్ష్యాలు పూర్తి చేయడం తలకు మించిన భారంగా మారింది అయితే ప్రభుత్వం వివిధ దశల్లో ఉన్న ఇళ్లను 2026 మార్చి నెల చివరిలోపు పూర్తి చేయాలని గడువు విధించినట్లు తెలుస్తుంది దీనితో అధికారులు లబ్ధిదారుల అవగాహన కల్పించే సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు ఇళ్ల నిర్మాణం పూర్తి త్వరగా చేయండి హౌసింగ్ పీడీ రాజారత్నం ప్రభుత్వ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి. ప్రభుత్వం కూడా వచ్చే ఎడాది మార్చి నెల చివరి వరకు గడువు ఇచ్చింది అన్ని మామూలుగా వసతులను కల్పిస్తాం లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంది. జిల్లా ప్రజా ప్రతినిధులు గళం వినిపిస్తారా అసెంబ్లీ సమావేశాలు ఈనెల 28 నుండి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజా ప్రతినిధులు పెండింగ్లో ఉన్న ఇళ్ల నిర్మాణం పై అసెంబ్లీ సమావేశాలు చర్చించాలని , ఇసుక ఐరన్ సిమెంట్ ప్రజలకు తక్కువ రేటుకు అందించేందుకు కోసం బడ్జెట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడాలని కడప జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# మంచి రుచులతో జైటూన్ మల్టీక్యూషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరం అల్మాస్‌పేటలోని ట్రంకు రోడ్డు ఆపోజిట్ గోల్డ్ స్టార్ అపార్ట్మెంట్ వద్ద జైటూన్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, సంఘ సేవకులు సలావుద్దీన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ యాలలో ఉన్నటువంటి జైటూన్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సయ్యద్ ఖాదర్, అబ్బు ప్యారిస్, ఖాజా ఖాన్ లు మన కడపలో ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం హోటల్ యజమానులు మాట్లాడుతూ మా ఫ్యామిలీ రెస్టారెంట్ లో మంచి విదేశీ ఫుడ్, బిర్యానీ మంది రుచికరమైన వం టలకాలతో చేయబడును అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు తదితరులు

# రామిరెడ్డి ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



కడప సిటీ మేజర్ న్యూస్ స్థానిక ప్రకృతి నగర్ నందు గల పీ రామిరెడ్డి ఫార్మసీ కళాశాలలో డెవిస్ ఫార్మా కంపెనీ వారు ప్రాంగణ నియామకాలు జరిపారు, కళాశాల కరస్పాండెంట్ గౌతంరెడ్డి ప్రిన్సిపాల్ నెల్సన్ కుమార్ కంపెనీ ప్రతినిధులు హరికృష్ణ నవీన్ ప్రాంగణ ఎంపికలు గురించి అవగాహన కల్పించారు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ నర సింహ, మనోహర్ సహాయపడ్డారు మొదటి దశలో రాతపరీక్షలు రెండో దశలో ముఖాముఖి నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలు నుండి 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు, అందులో 54 మంది రామిరెడ్డి విద్యార్థులు 20 మంది వేరే కళాశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నెల్సన్‌కుమార్ అభినందించారు.

# రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు ..!

### కూటమి ప్రభుత్వంలోనూ తప్పని కాలయాపన



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఏపీలో భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వచ్చి 10 నెలలు గడుస్తున్నా కూడా కొత్తగా రేషన్ కార్డుల జారీల విషయంలో ప్రభు త్వం కాలయాపన చేస్తోందని ప్రజలు అసం తృప్తిని వ్యక్తం చేస్తున్నారు బద్వేల్ నియోజక వర్గం అట్లూరు మండల ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతగానో ఆశతో ఎదురుచూ స్తున్నారు ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుల జా రీ ప్రక్రియ రేపు నెల, వచ్చే నెల అంటూ ప్రక టనలు ఇస్తుండటంతో అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా కొత్తగా పెళ్ల యినవారు రేషన్ కార్డుల కోసం సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు మాత్రం రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇంకా ఆన్లైన్ కు సైట్ ఓపెన్ కాలేదని ప్రజలకు చెప్పి పంపిస్తున్నారు ప్రభుత్వం ఇచ్చే పథకాల అన్నిటికీ రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుండడంతో ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు రేషన్ కార్డులలో మెంబర్లను తొలగించడం, యాడ్ చేయడం వివిధ కారణాల చేత రేషన్ కార్డులు తొలగిపోవడంతో ప్రభుత్వం అన్ని రకాల ఆప్షన్లతో రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ కూటమి ప్రభుత్వం జూన్ నెలలో ఏర్పడిన తర్వాత డిసెంబర్ 2 నుంచి రేషన్ కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని పండుగ సందర్భంగా కొత్త రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఆయన మాట్లాడారు కానీ ఇంతవరకు రేషన్ కార్డుల ప్రస్తావనే లేకుండా పోయింది గత ఫిబ్రవరి నెలలో మీడియాతో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులను క్యూఆర్ రూపంలో రీ డిజైన్ చేసి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలపడంతో ఏప్రిల్ నెలలోనైనా ప్రభుత్వం త్వరగా కొత్త రేషన్ కార్డులు జారి చేసే ప్రక్రియను మొదలు పెట్టాలని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా మైదుకూరు మండల పరిధిలలోని శెట్టివారిపల్లి జడ్పిహెచ్ హైస్కూల్ నందు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జె. ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్క అమ్మాయి వారి జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని, అందు బాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటు జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ అహల్య భాయి, స్కూల్ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించండి

### వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి


### రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్ లో జిల్లాకు రెండో స్థానం



**కడప మేజర్‌న్యూస్ :**గ్రామ,పట్టణ స్థాయిలో వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు,అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ.. ప్రజలకు సంతృప్త స్థాయిలో ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో ఆరోగ్యశ్రీ, అనుబంధ ఆస్పత్రులు ,పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఆరోగ్య సూచికలు, వైద్య శాఖ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని.. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు విజృంభించకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిదీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో ప్రస్తుత స్టేటస్ ఓపి,ఐపి, డెలివరీలు, ఇమ్యూనైజేషన్ వంటి రోజువారి డేటాను నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క పీ.హెచ్.సి సెంటర్లోని వైద్యాధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. పీ.హెచ్.సి పరిధిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించేలా పనిచేయాలన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విదులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లు,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఉత్తమమైన మౌలిక వసతుల సదుపాయాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఓపి ల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. ప్రణాళికా ప్రకారం సుఖ ప్రసవాలు ఇమ్మునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు,తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఒపి, ఐపి,ల్యాబ్ టెస్టు, డెలివరీ వంటి ఆరోగ్య సేవలలో %ూ% గ్రేడ్ సాధించి.. రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్ లో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లో మంచి ప్రతిభ చూపిన వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారులు మూడు నెలల ప్లాన్ అఫ్ యాక్షన్ పైన పిపిటి ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే హెల్త్ ప్రోగ్రామ్స్ ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన పారామీటర్స్ లను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ బాలంజనేయులు, డిసీహెచ్ఎస్ ఇన్చార్జి కరిముల్ల, కడప డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉమా మహేశ్వర రావు, బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్,పులివెందుల డిప్యూటీ ఖాజా మొయినుద్దీన్,జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ శివ ప్రసాద్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్, పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో మాతృమూర్తి చిత్రం ఆవిష్కరణ

### ఘనంగా సాగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** మండల పరిషత్తు సభ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రసంగించారు అంగన్ వాడి కార్యకర్తలు చిరుధాన్యాలతో ఆవిష్కరించిన మాతృమూర్తి చిత్రం ఎంతగానో ఆకట్టుకుంది పౌష్టికాహార మేళాను నిర్వహించారు చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను గర్భవతులు బాలింతలు చిన్న పిల్లల తల్లులు ఎలా తయారుచేసుకోవాలనే విధానాన్ని అంగన్ వాడి కార్యకర్తలు వివరించారు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఈఓ పి ఆర్ డిషాకీర్ అలీ ఖాన్ ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి మండల ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ సూపర్వైజర్లు విజయేశ్వరి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# విద్యార్థుల త్రాగు నీరు కొరకు ఆర్.ఓ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

### యుసీఐఎల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ – వేముల ఐటిఐలో "స్వచ్ఛతా పక్వాడ" కార్యక్రమం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేములలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఐ.టి.ఐ విద్యార్థుల త్రాగునీటి కొరకు సుమారు ఆరు లక్షల రూపాలతో ఆర్.ఓ ప్లాంట్ నిర్మాణమునకై యూసీఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ భూమి పూజను బుధవారం నిర్వహించారు. వేముల మండల కేంద్రంలోని ఐ.టి.ఐలో బుధవారం వారు యూసీఐఎల్ బృందంతో కలిసి "స్వచ్ఛతా పక్వాడ" కార్యక్రమాన్ని నిర్వహించారు, అందులో భాగంగా..ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులకు సే నో టు ప్లాస్టిక్ జ్యూట్ బ్యాగ్స్ ను యు.సి.ఐ.యల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ అందించారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ సుగునావతి,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య,చీఫ్ సూపెరడెంట్ విజయ్ కుమార్, సి.యస్.ఆర్ అధికారి డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, అడిషినల్ సూపరింటెండెంట్ సివిల్ యశ్వన్త్, సి.యస్.ఆర్ కో–ఆర్డినేటర్ గంగిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రాగునీరు పారిశుద్ధ్యం సర్వే పై సమావేశం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు పారిశుద్ధ్యం వర్క్ ఫ్రం హెూం శానిటేషన్ డోర్ టు డోర్ చెత్త సేకరణ ఎస్ డబ్ల్యూ పిసి నిర్వహణ తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మహిళా పోలీసులకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ బీ ఈ ఒ పి ఆర్ డి మురళీమోహన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో వీటి సమస్యల పైన ప్రత్యేక సభ్యులు తీసుకోవాలని తెలియజేశారు . కార్యక్రమంలో మండల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేనా ప్లీనరీని విజయవంతం చేయండి


## జిల్లా సమన్వయకర్త తాతిరెడ్డి నాగేంద్ర



వేంపల్లె మేజర్ న్యూస్:జనసేనా పార్టీ అవిర్భావ దినోత్సవం సంధర్భంగా చేపట్టే ప్లీనరీని కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో జనసేన పార్టీ పులివెందుల ఇన్ ఛార్జ్ డాక్టర్ హరీష్ రవిశంకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సమన్వయకర్త తాతిరెడ్డి నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ లు హజరైనారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త తాతిరెడ్డి నాగేంద్ర మాట్లాడుతూ మార్చి 14వ తేదీన జనసేనా పార్టీ అవిర్భావించిందని చెప్పారు. కాబట్టి మార్చి 14వ తేదిన పీఠాపురంలో జనసేన పార్టీ ప్లీనరీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్లీనరీని పులివెందుల నియోజకవర్గం నుండి భారీ ఎత్తున జనసేనకులు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. పులివెందుల నియోజకవర్గంలోనే కౌలు రైతుఉ ఆత్మహత్య చేసుకోవడంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన సొంత నిధులను అప్పుల భారంతో మృతి చెందిన కౌలు రైతులకు ప్రతి ఒక్కరికి రూ లక్ష ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం కోసమే జనసేనా పార్టీ పుట్టిందని చెప్పారు. అలాంటి పుట్టిన రోజును జనసైనికులు అందరూ పండుగ చేసుకోవాలని కోరారు. కులం, ప్రాంతం, వర్ణం లాంటి బేధాలు జనసేనా పార్టీ అధ్యక్షుడుకు లేవన్నారు. సిద్దంత పరంగా మాట్లాడుతాడే తప్ప వ్యక్తిగతంగా మాట్లాడడం జరగదని చెప్పారు. పీఠాపురంలో జరిగే ప్లీనరీ సమావేశానికి పులివెందుల నియోజక వర్గంలోని 7 మండలాల్లో నుండి జనాలను తరలించాలని కోరారు. ప్రతి మండలంకు వెళ్లి ప్రజలను చైతన్య వంతులు చేసి ప్లీనరీకి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, పులివెందుల నియోజకవర్గం ఇన్ ఛార్జ్ డాక్టర్ హరీష్, జనసేన నాయకులు దాసరి రవిశంకర్, పులివెందుల, లింగాల జనసేన నాయకులు ఆలూరు ముని జగదీష్ బాబు, వేలూరు మహేశ్వరరెడ్డి, కుళాయప్ప తో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సోమా రామసుబ్బారెడ్డి నేత్రదానం





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్ లోని సోమా రామసుబ్బారెడ్డి (79 సంవత్సరాలు) బుధవారం మరణించడంతో ఆయన భార్య సరోజినీ దేవి, కుమారులు భాస్కర్ రెడ్డి, బాబు రెడ్డి,కోడళ్ళు విజయ, లీలావతి, తమ్ముళ్లు ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, బీవీ కృష్ణారెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థస్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమా చారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని లేదా బంధువులు, సన్నిహితులు మరణించిన, మనిషి మరణా నంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 9866727534 లేదా 7093204537లకు సమాచారం ఇచ్చినట్లు అయితే కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతదేహం నుండి సేకరించిన కార్నియాలను చూపు కోల్పోయి అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు అవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# సీతారాముల కళ్యాణానికి గోటితో తలంబ్రాలు



వేంపల్లి మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో స్వామివారి తలంబ్రాలకు సేంద్రియ వ్యవసాయంతో పండించిన వడ్లను వేంపల్లెలోని శ్రీ మంగళగౌరీ దేవస్థానంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో మహిళలు గోటితో వలచి తలంబ్రాలను తయారు చేశారని బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప,కటిక చంద్రశేఖర్లు తెలిపారు. బుధవారం ఆలయంలో గౌరీదేవి అష్టోత్రాలు, లలితసహస్ర నామాలు, శ్రీ రామ సంకీర్తనలతో భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఇందులో పాల్గొడం ఎంతో అదృష్టమని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ,బలిజ సంఘం గౌరవ సలహాదారులు నక్కా రాజారామ్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు ప్రవీణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బైకు సేద్యం - రైతు సరికొత్త ప్రయోగం



పులివెందుల మేజర్ న్యూస్ బిందు తుంపర సేద్యం అనేవి కాకుం డా బైకు సేద్యం కూడా ఉంటుందని ఓ రైతు కొత్త ప్రయోగం చేపట్టాడు. కాడెద్దులు కరువై యంత్రాల సేద్యం బరువైన నేపథ్యంలో ఈ బైకు సేద్యం ఇప్పుడిప్పుడే రైతులు అలవాటు చేసుకుం టున్నారు. ఈ క్రమంలో లింగాల మండలంలో రైతు తన పంట పొలంలో బైక్ పై సేద్యం ప్రారంభించాడు. అరటి పంట లో ఎద్దులు ట్రాక్టర్ సేద్యం తరహాలో బైకు సాయంతో కలుపు నివారణ పనులు ప్రారంభించాడు. ఇలాంటి బైకు సేద్యాలు వజయవంతమైతే ప్రతి ఒక్కరూ బైకు సేద్యం వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని పలు రైతులు వ్యాఖ్యానించారు. ఏదిఏమైనా వ్యవసాయం అంటేనే భారమవుతున్న ఈ రోజుల్లో మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బండికి పెట్రోల్ ఖర్చు కలిసొచ్చిన పర్వాలేదనుకుని సేద్యం సాగించడం గొప్ప విషయమని రైతులు ప్రశంసిస్తున్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమా మిళ్ల పంచా యతీ కార్యాలయం ఆవరణం లో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ సందర్శిం చారు. అనంతరం సర్పంచ్ పిల్లలతో ఇష్టాగోష్టిగా ముచ్చ టించారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వటాన్ని పరిశీలించి అంగ న్వాడి టీచర్‌కు పలు సలహాలు సూచనలు ఇవ్వ డం జరిగింది. కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసి డెంట్ లేత్ మిషన్ షరీఫ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి ఆయా పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## పులివెందుల ఎక్సైజ్ శాఖ సీఐ చెన్నారెడ్డి





వేంపల్లె మేజర్ న్యూస్:మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని పులివెందుల ఎక్సైజ్ శాఖ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని, వీటిక అలవాటుపడి తమ భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే దీని వల్ల శరీరంలో కలిగే దుష్ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వీటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో మాదక ద్రవ్యాలు ఒకటని, నివారించేందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, శ్రీకాంత్ రెడ్డి, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

## ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి

కడప మేజర్ న్యూస్ ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి చర్యలు తీసుకొని ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ క్యాంపస్ పరువును కాపాడాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు విద్యార్థినిపై లైంగిక వేధింపుల సంఘటన జరిగితే విద్యార్థినిలందరికీ అండగా ఉండాల్సిన డైరెక్టర్ బాధితురాలికి వ్యతిరేకంగా కేసు నమోదు కాకుండా ప్రయత్నం చేయడం దురదృష్టకరమని అన్నారు కుమారస్వామి డైరెక్టర్ గా పని చేస్తున్న కాలంలో మహిళా ఉద్యోగిని పై గతంలో సెక్సువల్ అరాచ్మెంట్ కు సంబంధించి కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సంబంధిత ఉద్యోగిపై చర్యలు తీసుకోలేదన్నారు ఒక మహిళ హోం మంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా డైరెక్టర్ ప్రయత్నం చేయడం పట్ల రవిశంకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. ట్రిబుల్ ఐటీ విద్యార్థిని పై లైంగిక వేధింపులు పాల్పడ్డాం ఫిజిక్స్ అధ్యాపకుడు తిరుపతిరావు పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు శాశ్వతంగా ఎక్కడ ఉద్యోగం చేయకుండా చట్టం తీసుకురావాలని కోరారు ట్రిబుల్ ఐటీ లో మహిళ ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసి గత కొంతకాలంగా జరిగిన వేధింపుల ఘటనల పైన విచారణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఎలాంటి టెండర్లు లేకుండా పండ్ల దుకాణాలు టీ దుకాణాలు టెంకాయల దుకాణాలు నిర్వాహకులకు ఇచ్చి ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు తన తన ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయని ఇలాంటి వ్యవహారాలను ఆయన కప్పిపుచ్చడం




బాధాకరమని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ , నగర అధ్యక్షులు హరిబాబు పాల్గొన్నారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2025 ROUND UP January

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన రైలు CR-450 నమూనాను ఇటీవల ఏ దేశం ప్రారంభించింది?
1. ఫ్రాన్స్ 2. చైనా
3. రష్యా 4. భారతదేశం

. నొప్పి లేని ఇంజెక్షన్ల కోసం సూది రహిత షాక్ సిరంజిలను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
1. IIT హైదరాబాద్ 2. IIT ఢిల్లీ
3. IIT బాంబే 4. IIT మద్రాస్

. వివాద్ సే విశ్వాస్ పథకం ఏ రంగానికి సంబంధించినది?
1. వ్యవసాయం 2. పన్ను విధింపు
3. సైన్స్ అండ్ టెక్నాలజీ 4. విద్య

.సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) కొత్త డైరక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
1. A.P. మహేశ్వరి 2. ప్రకాష్ మిశ్రా
3. ఓ పి సింగ్ 4. విటుల్ కుమార్

.సీనియర్ నేషనల్ పురుషుల హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ 2024 టైటిల్‌ను ఏ రాష్ట్రం గెలుచుకుంది?
1. హర్యానా 2. కేరళ?
3. పంజాబ్ 4. రాజస్థాన్

వార్తల్లో కనిపించే మీర్‌క్యాట్ రేడియో టెలిస్కోప్ ఏ దేశంలో ఉంది?
1. ఆస్ట్రేలియా 2. రష్యా
3. దక్షిణాఫ్రికా? 4. చైనా

.సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను ఇటీవల ఏ రాష్ట్రం గెలుచుకుంది?
1. పశ్చిమ బెంగాల్? 2. కేరళ
3. ఒడిషా 4. పంజాబ్

.బిజినెస్ రెడీ (B-READY) అనేది ఏ సంస్థ యొక్క ప్రధాన నివేదిక?
1. అంతర్జాతీయ ద్రవ్య నిధి
2. ప్రపంచ బ్యాంకు?
3. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
4. ప్రపంచ వాణిజ్య సంస్థ

.క్వాంటంప్రాసెసర్ విల్లోను ఏ సంస్థ ప్రారంభించింది?
1. అమెజాన్ 2. మెటా
3. గూగుల్ ? 4. మైక్రోసాఫ్ట్

0. ఇటీవల మరణించిన ఎస్.మణిలాల్ ఏ రంగానికి సంబంధించినవారు?
1. జర్నలిజం 2. వర్గీకరణ?
3. క్రీడలు 4. రాజకీయాలు

1 షెందుర్నీ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
1. కేరళ? 2. తమిళనాడు
3. మహారాష్ట్ర 4. కర్ణాటక

2. పోషకాల ఆధారిత సబ్సిడీ (NBS) పథకంతో ఏ కేంద్ర మంత్రిత్వ శాఖ అనుబంధించబడింది?
1. స్కెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
2. రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ?
3. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
4. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

3.జాతీయ SARAS మేళా 2025కి హోస్ట్‌గా ఉన్న రాష్ట్రం ఏది?
1. కర్ణాటక 2. కేరళ
3. మహారాష్ట్ర 4. గుజరాత్

4.ఇటీవల వార్తలలో కనిపించిన INS సూరత్ అంటే ఏమిటి?
1. ఫ్లీట్ ట్యాంకర్
2. కమోర్టా-క్లాస్ కొర్వెట్‌లు
3. అణుశక్తితో నడిచే విమాన వాహక నౌక
4. స్టెల్త్ డిస్ట్రాయర్

5.ఇటీవల వార్తల్లో కనిపించిన స్క్రబ్ టైఫస్ ఏ ఏజెంట్ వల్ల వస్తుంది?
1. వైరస్ 2. ఫంగస్
3. బాక్టీరియా 4. ప్రోటోజోవా

16. భారతదేశపు మొట్టమొదటి కోస్ట్‌ల్కెన్-వాడర్స్ బర్డ్ సెన్సస్ ఎక్కడ నిర్వహించబడింది?
1. పులికాట్ సరస్సు పక్షుల అభయారణ్యం, ఆంధ్రప్రదేశ్
2. మెరైన్ నేషనల్ పార్క్, జామ్‌నగర్
3. సత్పురా నేషనల్ పార్క్, మధ్యప్రదేశ్
4. నవాబ్‌గంజ్ పక్షుల అభయారణ్యం,ఉత్తర ప్రదేశ్

17. 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ వేదికగా ఏ నగరం ఉంది?
1. భోపాల్ 2. హైదరాబాద్
3. జైపూర్ 4. లక్నో

18.జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ (GEAC) ఏ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది?
1. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
2. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
3. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
4. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ



19. నేల కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి మరియు వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇటీవల ఏ సంస్థ బ్యాక్టీరియాను అభివృద్ధి చేసింది?
1.IIT కాన్పూర్ 2.IIT మద్రాస్
3.IIT బాంబే 4.IIT గౌహతి

20.బ్రెజిలియన్ వెల్వెట్ చీమల జాతి ప్రధానంగా ఏ ఆవాసంలో కనిపిస్తుంది?
1. రెయిన్‌ఫారెస్ట్ 2. పొద ఎడారి
3. సవన్నా గడ్డి భూములు 4. పైవేవీ లేవు

21. లడ్కీ బహిన్ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
1. మహారాష్ట్ర 2. గుజరాత్
3. కర్ణాటక 4. తమిళనాడు

22.బ్యాండెడ్ రాయల్ సీతాకోకచిలుక ఇటీవల ఏ రాష్ట్రంలో కనిపించింది?
1. అస్సాం 2. మిజోరం
3. త్రిపుర 4. సిక్కిం

23.కేంద్రీకృత పెన్షన్ చెల్లింపుల వ్యవస్థ (CPPS) ఏ సంస్థచే అమలు చేయబడింది?
1. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO)
2. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
3. ఆర్థిక మంత్రిత్వ శాఖ
4. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ & పబ్లిక్ గ్రీవెన్స్

24.ఇటీవల వార్తల్లో కనిపించిన మిథైల్ కోబాలమిన్, ఏ విటమిన్ యొక్క యాక్టివేట్ రూపం?
1. విటమిన్ డి 2. విటమిన్ ఎ
3. విటమిన్ B12 4. విటమిన్ K

25.ప్రజా వ్యయంలో పారదర్శకత మరియు జవాబు దారీ తనాన్ని మెరుగుపరచడానికి CAG ఉపయోగించే డిజిటల్ ప్లాట్‌ఫారమ్ పేరు ఏమిటి?
1. డిజిటల్ ట్రాన్స్‌పరెన్సీ టూల్‌కిట్ (DTT)
2. పబ్లిక్ స్పెండింగ్ ఎనల్కెజర్ (PSA)
3. ఓపెన్ డేటా కిట్ (ODK)
4. పైవేవీ లేవు

26. ప్రవాసీ భారతీయ దివస్ కన్వెన్షన్ 2025 ఏ నగరం హోస్ట్‌గా ఉంది?
1. చెన్నై 2. భోపాల్
3. భువనేశ్వర్ 4. హైదరాబాద్

27.షాహిద్ మధో సింగ్ హాత్ ఖర్చా పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1. కర్ణాటక 2. రాజస్థాన్
3. గుజరాత్ 4. ఒడిషా

28.'పంచాయత్ సే పార్లమెంట్ 2.0' కార్యక్రమం ఏ గిరిజన నాయకుడి 150వ జయంతిని స్మరించు కుంటుంది?
1. బిర్సా ముండా 2. రాణి దుర్గావతి
3. తిరోత్ సింగ్ 4. లక్ష్మణ్ నాయక్

29.వార్తల్లో కనిపించిన బనిహాల్ బైపాస్ ఏ రాష్ట్రం/యూటీలో ఉంది?
1. సిక్కిం 2. అస్సాం
3. జమ్మూ మరియు కాశ్మీర్ 4. హిమాచల్ ప్రదేశ్

30. సశక్త్ బేటి మరియు ఇ-దృష్టి కార్యక్రమాలను ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
1. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
2. విద్యా మంత్రిత్వ శాఖ
3.గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

31 జనవరి 2025లో అధికారికంగా బ్రిక్స్‌లో పూర్తి సభ్యునిగా చేరిన దేశం ఏది?
1. సింగపూర్ 2. మారిషస్
3. ఇండోనేషియా 4. మలేషియా

32. ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవంగా ఏ రోజును జరుపుకుంటారు?
1. జనవరి 5 2. జనవరి 6
3. జనవరి 7 4. జనవరి 8

33.ప్రపంచంలో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌లో భారతదేశం ర్యాంక్ ఎంత?
1. మొదటిది 2. రెండవది
3. మూడవది 4. నాల్గవది

34.ముఖ్యమంత్రి మైయ సమ్మాన్ యోజనను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1. ఒడిషా 2. జార్కండ్
3. బీహార్ 4. గుజరాత్

35.74వ సీనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్‌కు ఆతిథ్యం ఇచ్చే రాష్ట్రం ఏది?
1. గుజరాత్ 2. ఉత్తరాఖండ్
3. మధ్యప్రదేశ్ 4. ఒడిషా

36 వార్తల్లో కనిపించిన కల్పేని ద్వీపం ఏ రాష్ట్రం/ యూటీలో ఉంది?
1. లక్షద్వీప్
2. అండమాన్ మరియు నికోబార్
3. తమిళనాడు 4. పుదుచ్చేరి

37.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు కొత్త అంతరిక్ష కార్యదర్శి మరియు ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1. ప్రహ్లాద్ చంద్ర అగర్వాల్
2. అనిల్ భరద్వాజ్ 3. వి నారాయణన్
4. శివ ప్రసాద్

38.రోడ్డు ప్రమాద బాధితుల కోసం నగదు రహిత చికిత్స పథకం ప్రారంభించిన మంత్రిత్వ శాఖ ఏది?
1. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
2. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
3. ఆర్థిక మంత్రిత్వ శాఖ
4. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ

39 .తిపేశ్వర్ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
1. గుజరాత్ 2. కర్ణాటక
3. మహారాష్ట్ర 4. కేరళ

40. ఇటీవల వార్తలలో కనిపించిన Twigstats అంటే ఏమిటి?
1. వాతావరణ విశ్లేషణ కోసం ఒక గణాంక నమూనా
2. పురాతన వాణిజ్య మార్గాలను మ్యాపింగ్ చేయడానికి ఒక సాధనం
3. అట్లాంటిక్ మహాసముద్రంలో కనుగొనబడిన కొత్త ఖనిజం
4. సమయ-స్తరీకరించిన పూర్వీకుల విశ్లేషణ సాధనం

41. ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ 2025ని ఏ సంస్థ విడుదల చేసింది?
1. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF)
2. ప్రపంచ బ్యాంకు
3. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)
4. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP)

42. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ని ఏ రాష్ట్రంలో జరుపుకుంటారు
1. ఒడిషా 2. తమిళనాడు
3. కేరళ 4.ఆంధ్రప్రదేశ్?

43.భారతదేశం యొక్క మొట్టమొదటి కమర్షియల్ యుటిలిటీ-స్కేల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (BESS) ఏ ప్రదేశంలో ఉంది?
1. కిలోక్రి, దక్షిణ ఢిల్లీ
2. అమర్సర్, జైపూర్
3. ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్
4. పోఖ్రాన్, జైసల్మేర్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1)2 | 2)3 | 3)2 | 4)4 | 5)2 |
| 6)3 | 7)1 | 8)2 | 9)3 | 10)2 |
| 11)1 | 12)2 | 13)2 | 14)4 | 15)3 |
| 16)2 | 17)1 | 18)2 | 19)3 | 20)2 |
| 21)1 | 22)3 | 23)1 | 24)3 | 25)3 |
| 26)3 | 27)4 | 28)1 | 29)3 | 30)2 |
| 31)3 | 32)2 | 33)3 | 34)2 | 35)1 |
| 36)1 | 37)3 | 38)2 | 39)3 | 40)4 |
| 41)1 | 42)4 | 43)1 | | |

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# అంగన్వాడీ స్కూళ్ళకు రేషన్ పంపిణీ సమయాన్ని మార్పు చేయాలి

## అంగన్వాడీ యూనియన్ వినతి

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీసెంటర్లకు ప్రభుత్వం ప్రతినెల కేటాయించిన రేషన్ సరుకులను రేషన్ డీలర్ల దగ్గర తీసుకొనే సమయాన్ని ఉదయానికి లేదా సాయంత్రానికి మార్పు చేయవలసినదిగా సీఐటీయూ అంగన్వాడీ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మిలు బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఎఓ మనోహర్ రెడ్డికీ వినతిపత్రము సమర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీలకు బాలింతల కోసం పోషకాహారం అందించే అంగన్వాడీ స్కూల్లకు ఫోర్టిఫైడ్ బియ్యం,నూనె, కందిబ్యాడలు తీసుకోని రావటం కోసం ప్రతినెలా అంగన్వాడీ వర్కర్స్ రేషన్ డీలర్ల షాప్‌ల దగ్గర సాయంత్రం 8గంటల నుండి రాత్రి 11గంటల వరకు క్యూ లైన్‌లలో గంటల తరబడి వేచిఉండి ఆ సమయంలో రేషన్ తీసుకోవడం దారుణం అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అంగన్వాడీ సెంటర్‌ల లో విధులు నిర్వహించిన అంగన్వాడీవర్కర్స్ రేషన్ తీసుకోవడం కోసం రేషన్ డీలర్లు రాత్రి 11వరకు సమయం కేటాయిస్తే, ఈ రేషన్ అంగన్వాడీ సెంటర్‌ల లో చేర్చడానికి అర్ధరాత్రి వరకు సమయం పడుతుంది. ఒంటరిగా మహిళలు అర్ధరాత్రి సమయంలో సెంటర్‌లు ఓపెన్ చేస్తే, ఏదైనా సెక్యూరిటీ సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉన్నది. అనుకోని సంఘటనలు జరిగితే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు. మళ్ళీ మా అంగన్వాడీ ఉద్యోగులనే భాద్యులను చేస్తారు. అసలే అంతంత మాత్రమే చాలిచాలని జీతాలతో బ్రతికే చిరు ఉద్యోగుల మీద రేషన్ తీసుకునిరావడానికి అయ్యే రవాణా ఖర్చుల భారాన్ని కూడా ప్రభుత్వం మోపుతున్నది. రేషన్ తీసుకునే సమయాన్ని ఉదయం 6గంటల నుండి 9 గంటల వరకు కానీ (లేదా) సాయంత్రం 4 గంటల నుండి 8గంటల (లేదా) అంగన్వాడీసెంటర్లు పనిచేసే పని గంటలలో మార్పు చేయవలసినదిగా,



ఎమ్‌డియు ఆపరేటర్ వాహనాలు ద్వారా అంగన్వాడీ సెంటర్ల వద్దకు రేషన్ సప్లై చేయాలని మా అసోసియేషన్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సీఐటీయూ అనుబంధం ద్వారా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అదేవిదంగా ఓవర్ టైమ్‌లో పని చేసే కార్మికులకు ఓటీ అలెవెన్స్‌లు, రేషన్ తీసుకుని రావడానికి అయ్యే రవాణా ఖర్చులు టిఏ బిల్లులను కూడా మంజూరు చేయవల సిందిగా కోరుచున్నామని అన్నారు. ఈ విషయాలపై స్పందించిన ఎఓ గారు సివిల్ సప్లై అధికారులు ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాము అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏసుదాస్, అంగ న్వాడీ పట్టణకమిటీ సభ్యులు జి.సజీవజ్యోతి, కే.కృపామణి, బి.మేరీ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యం


## తెలంగాణ నాయకులను కలిసిన పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్



పులివెందుల మేజర్ న్యూస్ తెలంగాణా ఎమ్మెల్సీ, మాజీ. ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షులు మిత్రుడు,సోదర సమానులు బలమూరి వెంకట్ ని కలిసిన పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి,ఎంఎల్‌సి బల మూరి వెంకట్, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి తో మాట్లాడుతు కాంగ్రెస్‌పార్టీలో యువతకి మంచి బవిష్యత్ ఉంటుంది. మనమంతా రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్వేష ప్రసంగం చేయడం సరికాదు

## వైకాపా కార్యదర్శి పోలేపల్లి గణేష్



వేంపల్లె మేజర్ న్యూస్: వైకాపాకు చెందిన కార్యకర్తలకు ఏ ఉపకారం చేయవద్దని ఏపి సిఎం చంద్రబాబు విద్వేష ప్రసంగాలు చేయడం సరికాదని వైకాపా వేంపల్లె మండల కార్యదర్శి పోలేపల్లి గణేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమినేతలు సూపర్ సిక్స్ హామీలు ప్రకటించారన్నారు. అయితే ఒక్క పెన్షన్ తప్ప మిగిలిన హామీల మాటేమిటని ప్రశ్నించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఎన్నికల మేనిఫెస్టో హామీలే కాకుండా చెప్పని హామీలను కూడా అమలు చేసిన ఘనత తమ పార్టీదేనని అన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్న సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేని దద్దమ్మ ప్రభుత్వమని మండి పడ్డారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి హామీలు అమలుపై ఇంతవరకు క్లారిటీ లేదన్నారు. 9నెలల కూటమి పాలనలో సామాన్య ప్రజలు బిక్కుబిక్కు మంటున్నారని ఆరోపించారు.

# దళితులే లక్ష్యంగా చేసే దాడులు ఆపాలి

## జై భీమ్ మాల మహాసేన. పల్లెకొండు సంపత్




కడప మేజర్ న్యూస్ జై భీమ్ మాల మహాసేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో అయన తెలుపుతూ దళితులపై జరుగుతున్న దాడులు ఆపాలని కేవలం దళితులపై కక్ష సాధింపుగా జరిగే దాడులు ఆపాలని కోరారు 26వ డివిజన్ మసా పేటలో దళిత నాయకులు త్యాగరాజు పై కేవలం దళితుడు ఏం చేయలేడు అని అతనికి అన్ని అనుమతులు వున్నప్పటికి అతని ప్లాంట్ కూల్చడానికి అధికారులు దాదాపు 18 గంటల పాటు అతని వ్యకత్వం హననం చేస్తూ వందల మంది పోలీస్ యంత్రాంగంతో వాటర్ ప్లాంట్ కూల్చాడానికి ప్రయత్నం చేశారు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఒక దళితుడి పై ఇలా దారుణంగా చేయడం జై భీమ్ మాల మహాసేన తరపున ఖండిస్తూ దీనిపై యస్సి కమిషన్ కు ఫ్యాక్స ద్వారా పిర్యాదు చేసాము. దళితులకు ఐదు రూపాయలు కు మంచినీరు ఇస్తూ అందరికి ఉపయోగంగా వుండే ప్లాంట్ కుళాదోయాలనుకోవడం సబబు కాదు కడపలో అనేక ప్లాంట్ లు ఉండగా దళితులపైనే ఎందుకు ఇంత కక్ష ఇలాంటి దాడులు ఆపాలని దళితులకు అండగా మా జైభీమ్ మాలమహాసేన దళిత సంఘాలు ముందుండి పోరాడ తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల మహాసేన ప్రధాన కార్యదర్శి చైతల్య సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద అదనపులోడ్ క్రమబద్ధీకరణ చేసుకోండి

## పోరుమామిళ్ల డిఈఈ రవిచంద్ర శేఖర్

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ పోరుమామిళ్ల, కలసపాడు, బి. కోడూరు, కాసినాయన మండల విద్యుత్ వినియోగదారులు తమ గృహ విద్యుత్ సర్వీసులకు అనుమతి పొందిన లోడ్ కంటే అదనపు లోడ్ కలిగి ఉంటే "స్వచ్ఛంద అదనపు లోడ్ క్రమబద్ధీకరణ "కింద 1.3.2025 నుండి 30.6. 2025 లోగా ప్రస్తుతం ఉన్న డిపాజిట్ రేట్ల లో 50 శాతం చెల్లించి అదనపు లోడ్ అనుమతి పొందవచ్చు అని పోరుమామిళ్ల డిఈ ఈ రవిచంద్ర శేఖర్ తెలిపారు. తగ్గించిన రేట్ల ప్రకారం ఒక్క కిలో వాట్ కు రూ. 1250, రెండు కిలో వాట్స్‌కు రూ. 2450 మరియు మూడు కిలో వాట్స్ కు రూ. 3650 చెల్లించి లోడ్ క్రమ బద్ధీకరణ పొందవచ్చు అన్నారు. గడువు ముగిసిన తర్వాత 50శాతం తగ్గింపు వర్తించదు. వినియోగదారులు ఏపీ ఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ ద్వారా లేదా పోరుమామిళ్ల విద్యుత్ కార్యాలయంలోగానీ డిపాజిట్ చెల్లించవచ్చును. విని యోగదారులు ఈ వకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# 9వ తేదీన క్రీడాకారుల సెలక్షన్

కడప మేజర్ న్యూస్ ఈనెల 9వ తేదీన జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండోర్ మున్సిపల్ స్టేడియం నందు క్రీడాకారుల సెలక్షన్ జరుగుతుందని సెక్రెటరీ ఎం నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరం శంకరాపురం లో సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రము ఆధార్ కార్డు తీసుకొని వచ్చి పోటీలో పాల్గొనవచ్చునారు. సెలక్షన్ అయిన వారు మార్చి 15, 16 తేదీన ఐజీఎంసి స్టేడియం విజయవాడ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనవచ్చును అన్నారు. కావున తమరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఈ సెల్ నెంబర్ల కు 7799 272773 73822 2669, సంప్రదించగలరని తెలిపారు.

# పుట్లంపల్లి, మీరాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది

## మండల వ్యవసాయ అధికారి సరస్వతి




కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని పుట్టంపల్లి, మీరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నువ్వులు వేరుశనగ మరియు కళింగర పంటను పరిశీలించడం జరిగింది. వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలను వివరించినారు. ప్రతి రైతు ఫార్మర్ రీజస్టర్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలియచేశారు. కార్యక్రమంలో భాగంగా, ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. రబీ సీజన్లో, ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ మార్చి 6వ తేదీ లోగ చేసుకోవాలని తెలియజేశారు. కార్య క్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివరంజని, ఇందిర రైతులు పాల్గొన్నారు.

# దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వేముల మేజర్ న్యూస్: ప్రజలు "దోమ కాటుకు గురి కావొద్దు – అనారోగ్యం బారిన పడవద్దు" అని,దోమ కాటుకు గురి కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ,జిల్లా మలేరియా అధికారి మనోరమ పేర్కొన్నారు.వేముల మండలం లోని వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక బెస్తవారిపల్లె సమీపంలో ఉన్న రోడ్డు నిర్మాణ కార్మికులకు సంబందించిన కంపెనీ వారు నిర్మించిన తాత్కాలిక నివాస గృహాలను బుధవారం ఉదయం జిల్లా మలేరియా అధికారి మనోరమ సందర్శించారు.అందులో భాగంగా హెచ్.ఆర్ కు కార్మికులు దోమ కాటుకు గురుకాకుండా తీసుకోవసలసిన జాగ్రత్తలు గురించి తగు సూచనలు ఆమె తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా,బోధ వ్యాధి మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు వస్తాయన్నారు. కార్మికులు దోమకాటుకు ఎవరు గురికాకుండా రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని,నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, వాడుతున్న కూలర్ నీటిని వారానికి ఒకసారి నీరు మార్చాలని సూచించారు.అలాగే దోమల నివారణ కొరకు ఏ.సీ.ఎం మందు పిచికారి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా సహాయ మలేరియా అధికారి వెంకటరెడ్డి,సబ్ యూనిట్



అధికారి సిద్దయ్య,సీనియర్ అసిస్టెంట్ నరేష్,సూపర్ వైజర్ రమేష్,సి.హెచ్.ఓ వీణా కుమారీ,ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరీ, గోపాల్, ఆశా కార్యకర్తలు లక్ష్మిదేవి, శాంతి, కార్మికులు పాల్గొన్నారు.

## కుటుంబ భవిష్యత్తుకు మహిళలు పునాది : ఎస్ఐ రంగరావు



వేంపల్లె మేజర్ న్యూస్: దేశ కుటుంబ భవిష్యత్తుకు మహిళల పునాది లాంటి వారిని వేంపల్లి ఎస్సై రంగారావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రంగరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విధ్యార్థినిలకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. రాబోయే తరాలకు మహిళలు ఆదర్శంగా జీవించాలని ప్రతి మహిళ దేశ కురోభివృద్ధికి పాటు పడాలన్నారు. అలాగే మహిళలు వివిధ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాల గురించి వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ మొబ్కెల్ ఫోన్ వినియోగంపై జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. అంతేకాకుండా ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు మాట్లాడుతూ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటిలు నిర్వహించారు. విజేతలకు మహిళా దినోత్సవం రోజున వేంపల్లె సిఐ సురేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సభ్యురాలు డాక్టర్ మల్లేశ్వ రమ్మ, లైబ్రేరియన్మాధవరావు, ఫిజికల్ డ్కెరెక్టర్ తేజేంద్ర పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో నలంద విద్యార్థుల ప్రభంజనం




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ జాతీయ స్థాయిలో సైన్స్ ఓలంపియాడ్లో నలంద పాఠశాల విద్యార్థులు 15 మంది బంగారు పథకాలు సాధించారని కరెస్పాండెంట్ బి. సోమేశ్వరరెడ్డి తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని ప్రిన్సిపాల్ బి. వెంకటస్వామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. విజిత, హెడ్ మాస్టర్ ఇ. సర్వేశ్వర్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## బిఎస్పి మహా సదస్సును జయప్రదం చేయండి

### బిఎస్పి కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప పిలుపు



కడప మేజర్ న్యూస్ బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు డి.ఎస్. జయరాం ఆధ్వర్యంలో బిఎస్.పి మహాసదస్సు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప హాజరై సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు బందెల గౌతం కుమార్ ఆదేశాల మేరకు కడప బి ఎస్ పి జిల్లా కార్యాలయంలో మహా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ మహా సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ కోఆర్డినేటర్ ఎంపీ రాజ్యసభ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి రాంజీ గౌతమ్, సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్య, ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్స్ బక్క పరంజ్యోతి, డాక్టర్ పూర్ణచంద్ర రావు, ఆర్జే మలికల్ మిగతా రాష్ట్ర నాయకులు అందరూ హాజరవుతున్నారు. కనుక కడప జిల్లా నుండి ఏడు అసెంబ్లీ నుండి బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో విజయవాడ నగరానికి ఈ మహా సదస్సుకు వందలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలచంద్ర ప్రధాన కార్యదర్శి ఓబయ్య బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్ మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు బేబీ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా



కడప మేజర్ న్యూస్ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ప్రజలకు తనవంతుగా తోడ్పాటు అందిస్తూ రంజాన్ కిట్లను పంపిణీ చేయడం సంతోషదాయకంగా ఉందని కడప నగర యువజన నాయకులు జరుగు వెంకటరమణారెడ్డి (నాని) పేర్కొన్నారు. కడప నగరం రవీంద్రనగర్ ప్రాంతంలో పేదలకు రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈమారు కూడా రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తమ సహచరుల తోడ్పాటుతో పేదలైన 100 నుంచి 160 కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహణ ద్వారా అధిక పుణ్యఫలాలు దక్కడంతో పాటు పేద వర్గాలు కూడా సంతోషదాయకంగా పండుగను నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు. భగవంతుడు మనకు ఇచ్చిన సొమ్ములో కొంత ధనాన్ని ఇలాంటి కార్యక్రమాలకు వెచ్చించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు రౌఫ్, సిద్దిఖ్, జిలాన్ పాల్గొన్నారు.

## మావూళ్ళమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవంలో ఇన్చార్జి మహేష్ రెడ్డి



చక్రాయపేట మేజర్ న్యూస్: చక్రాయపేట మండలం చిలేకాంపల్లి లో వెలసిన మావుళ్ళమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవంలో తెలుగు దేశం పార్టీ మండల ఇన్చార్జి తాళ్ళపల్లి మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు తో ఆశీర్వాదం అందించారు.. అనంతరం మహేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంకు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి.. ఇన్చార్జి బీ టెక్ రవి గారికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు... ఆయనతో పాటు మావి రెడ్డి.. రామాంజుల్ రెడ్డి.. యువనాయకులు లోమడ గణేష్ రెడ్డి.. ఎద్దుల చంద్ర.. ప్రసాద్ రెడ్డి.. ప్రసాద్ రెడ్డి ,రమణ రెడ్డి , వెంకటరామి రెడ్డినాగేంద్ర.. నర్సింహులు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## అజారుద్దీన్ జీకే గ్రూప్ తరపున రూ. 47,000 ఆర్థిక సహాయం



జమ్మలమడుగు మేజర్ న్యూస్:కంచుకోట వీధి దొమ్మర నంద్యాల గ్రామం మైలవరం మండలంకు చెందిన మహమ్మద్ అజారుద్దీన్ తమ అజా రుద్దీన్ జీకే గ్రూప్ సభ్యుల సహకారంతో రాజమండ్రికి చెందిన సత్య కార్తికేయకు 47,000 ఆర్థిక సహాయం చేశారు. వివరాలో ్లకెళితే రావులపాలెం మండలం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సత్య కార్తికేయ బాబుకు ప్రమాద వశాత్తు ప్రమా దం జరిగింది. 5 రోజుల క్రితం ఇంట్లో బాబుకు స్నానం చేయించడం కోసం వాటర్ హీట్ చేశారు. వాటర్ హీట్ చేసిన తర్వాత ప్రమాదవశాత్తు బాబు ఆ వేడి నీళ్ల బకెట్లోని వేడి నీళ్లు మొత్తం కార్తికేయ బాబు మీద పడ్డాయి. ఆ బాబుపై వేడి నీళ్లు పడిన వెంటనే దగ్గర్లో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటలకు వెళ్లారు. బాబుకు గాయలు కొంచెం ఎక్కువ అవ్వడం వలన ఈ హాస్పటల్లో వైద్యం చేయడానికి వీలు పడదు అని డాక్టర్లు తెలిపారు. తర్వాత కార్తికేయ తల్లితండ్రులు రాజమండ్రిలోనే సురక్ష హాస్పటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడ కార్తికేయను పరీక్షించిన డాక్టర్లు కాలిన గాయాలు శరీరమంతా ఉండడం వలన త్వరగా సర్జరీ చేయాలని చెప్పారు. దానికి మూడు లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. కార్తికేయ తల్లిదండ్రులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. కార్తికేయ తండ్రి సోమేశ్వరరావు డైలీ కూలికి వెళ్తూ కుటుంబాన్ని చూసుకుంటున్నారు. ఈ సర్జరీ నాలుగు లక్షలుతో కూడు కున్న విషయం కాబట్టి అజారుద్దీన్ జీకే గ్రూపులో ఉన్న శిరీష ద్వారా అజారుద్దీన్ జీకే గ్రూప్ సభ్యుల సహకారం కోరారు. అజారుద్దీన్ జీకే గ్రూప్ అధినేత మహమ్మద్ అజారుద్దీన్ కు తెలియజేయడం వలన వెంటనే తమ వాట్సాప్ గ్రూపుల్లో ఈ విషయాన్ని తెలియజేశారు. గ్రూప్ సభ్యుల సహకారంతో 47,000 ఆర్థిక సహాయం చేశారు. వివరాల్లోకెళితే దొమ్మర నంద్యాల కు చెందిన మహమ్మద్ అజారుద్దీన్ 2018 నుంచి గవర్నమెంట్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న నిరుద్యోగుల కోసం సాంకేతిక మాధ్యమాల్లో వాట్సాప్ గ్రూపులు టెలిగ్రామ్ గ్రూపులు క్రియేట్ చేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుద్యోగులకు రోజు కరెంట్ అఫైర్స్ ఉచిత మెటీరియల్ అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా సహాయం చేస్తున్నారు. గతంలో అజారుద్దీన్ జీకే గ్రూపులో కష్టపడి చదివిన నిరుద్యోగులు చాలామంది ఉద్యోగాలు సాధించారు. ఈ మంచి పనికి సహకరించిన తమ అజారుద్దీన్ ఫండ్స్ అడ్మిన్స్ తమ్ములందరికీ తమ గ్రూప్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రూప్ సభ్యుల సహకారం ఉన్నంతవరకు ఇలాంటి మంచి పనులు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఇంకా ఎవరైనా బాబుకు బాబుకు సహాయం చేయాలి అనుకున్న సభ్యులు త్వరగా స్పందించాలి అని తెలియజేశారు.